క్లుప్తంగా

మోడల్ స్కూల్ విద్యార్థినుల ప్రతిభ

బేతంచెర్ల: స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థిని తెలుగు శ్రావణి ఇంటర్ ప్రతిభ కనబరిచింది. శంకరాపురం గ్రామానికి చెందిన శ్రావణి మోడల్ స్కూల్‌లో ఉంటూ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతుంది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఎంపీసీలో 440/470 మార్కులు సాధించడంతో గ్రామస్తులు, తల్లి దండ్రులు అభినందించారు. సీఈసీ ప్రథమ సంవత్సరంలో బైనపల్లి గ్రామానికి చెందిన అంపల్లి సంధ్య 396 మార్కులు సాధించింది.

నేడు ఎమ్మెల్యే రోడ్‌షో

కొలిమిగుండ్ల: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించనున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సాయంత్రం 3 నుంచి బెలుం శింగవరం, బందార్లపల్లె, తుమ్మలపెంట, గొర్విమానుపల్లె గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించి ప్రజలనుద్దేశించి మాట్లాడతారన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు జీవశాస్త్రంపై సదస్సు

డోన్ టౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీవశాస్త్రంపై రాష్ట్రస్థాయి వెబ్ సదస్సునిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ భారతి తెలిపారు. సోమవారం కళాశాలలో వెబ్‌నార్‌కు సంబంధించిన బ్రోచర్లను జీవశాస్త్రం విభాగాధిపతి డాక్టర్ లక్ష్మయ్యతో కలిసి ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సదస్సుకు కడప, అనంతపురం ఆర్ట్స్ కళాశాలల జీవశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సావిత్రి, రాజశేఖర్ వ్యక్తలుగా వ్యవహరించనున్నారన్నారు. పాల్గొన దలచిన విద్యార్థులు, అధ్యాపకులు http://forms.gle/coUboMZd3ojwGbkm9 లేదా వాట్సాప్ గ్రూప్ లింక్ http://chat.whatsapp.com/-F2zt0jfaa2CEgYMZW2eANiaలో నమోదు చేసుకోవాలన్నారు.

మామిడి చెట్లు దగ్ధం

డోన్ టౌన్: మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు మనోహరెడ్డి మామిడి చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. పొలం గట్టుపైన ఉన్న ఎండు గడ్డికి నిప్పు రగులుకొని మంటలు వ్యాపించడంతో కోతకు వచ్చిన 15 మామిడి చెట్లు కాలిపోయి రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు.

వలంటీర్ల రాజీనామా

బేతంచెర్ల: మండల పరిధిలోని కొలుములపల్లె, ముద్దవరం, సీతారామాపురం గ్రామాలకు చెందిన 16 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను సోమవారం ఎంపీడీఓ రవి ప్రసాద్‌కు అందజేశారు. రాజకీయ పార్టీలు తమపై పగబట్టినట్లుగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు.

నాటుసారా విక్రేత అరెస్టు

బేతంచెర్ల: మండల పరిధిలోని సీతారామాపురం గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్న మాదన్నను పోలీసలు సోమవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివశంకర్ నాయక్ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

డోన్ టౌన్: పట్టణ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం సర్కిల్ వద్ద పాతపేటలో నివాసం ఉంటున్న వెల్దుర్తి మండలం బోగోలు గ్రామానికి చెందిన ఈరన్నగౌడ్‌ను అరెస్ట్ చేసి, అదని వద్ద నుంచి కర్ణాటకకు చెందిన 480 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.


విధులపై జాగ్రత్తలు వహించాలి

డోన్ టౌన్: విధుల పట్ల జాగ్రత్తలు వహించాలని విద్యుత్ శాఖ డోన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాద్ రెడ్డి సూచించారు. సోమవారం సబ్ స్టేషన్ ఆపరేటర్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, పోల్ టూ పోల్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో డీఈ రమణారావు, ఏఈలు నాగేశ్వరరెడ్డి, రాఘవేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

అప్రమత్తతతో ప్రమాదాల నివారణ

డోన్ టౌన్: అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ సాధ్యమని అగ్నిమాపక అధికారి రంగస్వామి అన్నారు. సోమవారం ఆర్టీసీ కొత్త బస్టాండ్‌లో ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ ఉన్నారు.

శిక్షణ తరగతుల తనిఖీ



శిక్షణ ఇస్తున్న తహసీల్దార్లు

డోన్ టౌన్: పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్‌లో జరుగుతున్న ఎన్నికల శిక్షణా తరగతులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డోన్ ఆర్డీఓ మహేశ్వరరెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తులు స్వీకరించారు. శిక్షణ తరగతుల్లో డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, తహసీల్దార్లు మాధవ కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జీవన్‌చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బనగానపల్లె, డోన్ నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. పథకాల లబ్ధి పొందిన ప్రతిఒక్కరూ సానుకూలంగా స్పందిస్తూ మరోసారి వైఎస్సార్‌సీపీనే గెలిపించుకుంటామని ముక్తకంఠంతో చెబుతున్నారు.

- ఇంటింటికి వెళ్లి ఓటేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు
- సానుకూలంగా స్పందిస్తున్న ప్రజలు

కాటసానిని దీవించాలని..

బనగానపల్లె: కాటసాని రామిరెడ్డిని దీవించాలని ఆయన సతీమణి జయమ్మ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. కోడలు మేధాశ్రీరెడ్డితో కలిసి సోమవారం మండలంలోని తమ్మడపల్లె, నిలువగండ్ల, జంబులదిన్నె గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని, అలాంటి ప్రభుత్వమే కావాలంటే ఎమ్మెల్యేగా తన భర్త రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి గెలిపించాలని జయమ్మ కోరారు. టీడీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆమె ఇంటింటికి వెళ్లి చెప్పారు. ఇచ్చిన మాట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తప్పరని, ఆయన ఉంటేనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని వివరించారు.



ఓటేయాలని కోరుతున్న కాటసాని జయమ్మ, కోడలు మేధాశ్రీరెడ్డి

కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, చంద్రుడు, చంద్రశేఖర్‌రెడ్డి, మద్దిలేటిరెడ్డి, కుళ్లాయిరెడ్డి, తిమ్మయ్య, గోపాల్, మధు బాలరాజు, శ్రీను, బోయ మద్దిలేటి, సుభాష్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

డోన్: స్థానిక తారకరామనగర్, ఇందిరానగర్‌లకు చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు పోస్టు ప్రసాద్, నాయకులు నితిన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రామాంజనేయులు, కొండయ్య, మనోహర్, రంగవల్లి, కాశీం, ఆనంద్, మల్లికార్జున, నాగేంద్ర, దూదేకుల సిద్దయ్య, మహేష్, నాగేంద్ర, శివప్రసాద్, శ్రీనివాసులు, గోకారి, మహేష్, సుంకన్న, క్రిష్టారెడ్డి, సురేష్, నారాయణ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, కౌన్సిలర్ మల్లికార్జునరెడ్డి, శరత్, పార్టీ నాయకులు సోమేష్ యాదవ్ పాల్గొన్నారు.

4వ వార్డులో

డోన్: నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలతో పాటు ఉచిత విద్యను అందించిన వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌లు కోరారు. 4వ వార్డులో పార్టీ పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి, కౌన్సిలర్ కటిక వేణు, పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఆర్ఈ రాజవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి స్థానికులకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

9వ వార్డులో..

9వ వార్డులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ దినేష్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల సంక్షేమ సాధ్యమని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట పార్టీ నాయకులు బుర్రు శ్రీధర్, ఫారెస్ట్ మౌలాబీ, రమేష్, రైల్వే భాస్కర్, నాగేంద్ర, వంశీ, రమణ, కోఆప్షన్ సభ్యులు పాతపేట రఫీ ఉన్నారు.

మహిళ కౌన్సిలర్లు ..

2, 3వ వార్డులలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్ ఆధ్వర్యంలో మహిళా కౌన్సిలర్లు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి అని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేయూత ఇచ్చారని వారు వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్ననే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని, అందుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మిట్టా ఉమామహేశ్వరి, వెంకటేశ్వరమ్మ, ఫాతిమా బీ, బత్తిన శివలక్ష్మి, బోయ సుమలత సురేష్, వెంకటలక్ష్మి, మౌలాబీ, మేకల విమల, బోయ కళావతి, స్వర్ణలత, పాలుట్ల మీనాక్షి, సుకన్య, రత్నమ్మ పాల్గొన్నారు.



జెండాపేటలో మంత్రి తనయుడు అర్జున్ రెడ్డి ప్రచారం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి

బేతంచెర్ల: ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు జయ ప్రకాశ్‌రెడ్డి తదితరులు మండ్లవానిపల్లె, బైనపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి, రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. బైనపల్లెలో తెలుగు మధు, మద్దయ్య, నాగరాజు, భూపాల్, రామచంద్రుడు, మద్దిలేటి స్వామి, లక్ష్మన్న, నాగరాజు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, మండ్లవానిపల్లె, శంకరాపురం, సీతారామాపురం సర్పంచులు యుగంధర్‌రెడ్డి, వెంకటేశ్వరమ్మ, వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: పట్టణంలోని జెండాపేట, ఆసర్ పేట, గౌరిపేటలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు అర్జున్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన తండ్రిని మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని అర్జున్ రెడ్డి ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆయన వెంట నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్స్ ముర్తుజావలీ, ఖాజా హుసేన్ పాల్గొన్నారు.



9వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు దినేష్‌గౌడ్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మహిళ కౌన్సిలర్లు



ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు

మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతివ్వండి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డితో కలిసి కాశీపురం, సుంకేసుల, చనుగొండ్ల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. బనగానపల్లె నియోజకవర్గానికే 32 పథకాలకు సంబంధించి 120 సార్లు సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి రూ.1,645 కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారని, అలాంటి నాయకుడిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని వారు గుర్తు చేశారు. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని రహదారులను కూడా బాగు చేయించామన్నారు. నియోజకవర్గ కేంద్రానికి చేరుకునేలా బనగానపల్లె నుంచి తమ్మడపల్లె, శివవరం, ఆకుమళ్ల మీదుగా రూ.10 కోట్లతో, ఆకుమళ్ల నుంచి సుంకేసుల చనుగొండ్ల, రెడ్డిపల్లె గ్రామాలకు రూ.4 కోట్లతో బీటీ రోడ్లను నిర్మించామన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చనుగొండ్ల సర్పంచ్ వల్లపురెడ్డి లచ్చమ్మ, సుంకేసుల ఉపసర్పంచ్ కైప పార్థసారథిరెడ్డి, నాయకులు అయ్యపురెడ్డి, రవీంద్రారెడ్డి, తిరుమలేష్ రెడ్డి, మంచాల నాగేశ్వరరెడ్డి, పురుషోత్తం రెడ్డి, కై చిన్న తులసిరెడ్డి నారపురెడ్డి, మంచాల తులసిరెడ్డి, మూల వెంకటేశ్వరరెడ్డి, చీకటి రాముడు, వల్లపురెడ్డి రామిరెడ్డి, సుంకిరెడ్డి, మహేశ్వరరెడ్డి, జేఏసీ కన్వీనర్ తల్లం సుబ్రమణ్యం పాల్గొన్నారు.



సుంకేసుల రోడ్‌షో లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి, చిత్రంలో జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి

దూదేకుల అభ్యున్నతికి కృషి చేస్తాం

- అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తాం
- కొలిమిగుండ్లలో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు హామీ
- దూదేకుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కాటసాని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కోవెలకుంట్ల: దూదేకుల అభ్యున్నతి కోసం వైఎస్సార్‌సీపీ కృషి చేస్తుందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ శివారులోని మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాల్లోని నూర్ బాషా(దూదేకుల ముస్లిం మైనార్టీ)కులస్తులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు దూదేకులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కానీ దూదేకుల కులాన్ని కించపరిచేలా మాట్లాడితే అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జీఓ విడుదల చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నికల అనంతరం కొలిమిగుండ్లలో దూదేకుల సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ బాజీ మాట్లాడుతూ దూదేకుల అభ్యున్నతికి కృషి చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో తమ మద్దతు ఇస్తున్నామన్నారు. ఎన్నికల అనంతరం దూదేకుల విద్యార్థుల పదవ తరగతి సర్టిఫికెట్లలో ఇండియన్ హిందూ దూదేకుల కాకుండా ఇండియన్ ముస్లిం దూదేకుల అనేవిధంగా జీఓ విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్‌బాజీ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి, సంజామల జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చిన్నబాబు, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ న్యాయ విభాగం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ఏపీ ఎన్‌జీఓ రాష్ట్రం మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసనాయక్, సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు డీసీ ఉసేన్, ఉపాధ్యక్షుడు ఆర్‌ఎంపీ దస్తగిరి, ఇల్లూరి బాబుబాషా, దస్తగిరి, సొదరదిన్నె మాజీ సర్పంచ్ దస్తగిరి, షేక్‌ముని, ఫక్రుద్దీన్, బాషా, పెద్దదస్తగిరి, బాషా దస్తగిరి పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారంలో రేషన్ బియ్యం స్మగ్లర్

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్రిష్టారెడ్డిపై పదికి పైగా కేసులు

డోన్: పట్టణ శివారులో నివసించే రేషన్ బియ్యం స్మగ్లర్ జగదుర్తి క్రిష్టారెడ్డి టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటుండటంతో ప్రజలు అవాక్కవుతున్నారు. ఇతడు గత టీడీపీ హయాంలో చౌకదుకాణదారుల సాయంతో నిరుపేదలకు అందించే రేషన్ బియ్యాన్ని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటూ పలుమార్లు పోలీసులకు చిక్కాడు. ఇతనిపై ఇప్పటికీ అనంతపురం జిల్లా యాడికి, గుత్తి, పెద్దపప్పూరు, తాడిపత్రి, కర్నూలు జిల్లా డోన్, కృష్ణగిరి, వెల్దుర్తి, ఉలిందకొండ పోలీసుస్టేషన్లలో పదికి పైగా రేషన్ బియ్యం అక్రమ తరలింపు కేసులు నమోదై ఉన్నాయి. 420, ఐపిసి 7(ఎ)ఈసి యాక్ట్, 1004–2020, 205–2021, 212–2019 ఐపిసి సెక్షన్ల కింద పలు కేసులు నమోదయ్యాయి. కాసులకు కక్కుర్తి పడే కొందరు రేషన్ షాపు డీలర్లు అర్హులైన పేదలకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయకుండా క్రిష్టారెడ్డితో కుమ్మక్కై అక్రమ మార్కెట్‌కు తరలించేందుకు తోడ్పడుతున్నారు. దీంతో నిరుపేద ప్రజలు నష్టపోవడమే గాక, రేషన్ బియ్యాన్ని సైతం స్మగ్లింగ్ చేసే క్రిష్టారెడ్డి లాంటి వ్యక్తులు రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు. టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్న జగదుర్తి క్రిష్టారెడ్డి ఈ ప్రాంతంలో రేషన్‌బియ్యం స్మగ్లర్‌గా పేరుగాంచారు. ఈ ఎన్నికల్లో సైతం బాహాటంగా టీడీపీ అభ్యర్థి తరపున చెట్టాపట్టాలేసుకొని తిరుగుతుండటంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పట్టణ శివారుతో పాటు వెల్దుర్తి పట్టణంలోని జెడ్పీ గెస్ట్‌హౌస్ వద్ద స్థావరాలు ఏర్పరుచుకొని రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.



కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డితో కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న క్రిష్టారెడ్డి

క్రిష్టారెడ్డిపై ఉన్న కొన్ని కేసులు

డోన్ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో క్రైం నంబర్ 186–2022, 420 ఐపిసి సెక్షన్ 7(ఎ)ఈసి యాక్ట్, యాడికి పోలీసుస్టేషన్‌లో క్రైం నంబర్ 212–2019, 420 ఐపిసి 7(ఎ)ఈసి యాక్ట్, గుత్తి పోలీసుస్టేషన్‌లో క్రైం నంబర్ 1004–2020, 420 ఐపిసి, ఇదే స్టేషన్‌లో 205–2021, 420 ఐపిసి7(ఎ) ఈసి యాక్ట్, అనంతపురం జిల్లా పెద్ద ఒడగూరు పోలీసుస్టేషన్‌లో 72–2021, 420 ఐపిసి సెక్షన్ 7(ఎ)ఈసి యాక్ట్

రేపు సీతారాముల కల్యాణం

కోవెలకుంట్ల: శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో వెలసిన రామాలయాల్లో బుధవారం సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించనున్నారు. మండలంలోని గుళ్లదూర్తి గ్రామంలోని సీతారామాశ్రమంలో భద్రాచలం తరహాలో సీతారాముల కల్యాణం కమనీయంగా జరుపనున్నారు. పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో శ్రీరామచంద్రమూర్తి, సీతామహాదేవి కల్యాణ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని వెలగటూరు, భీమునిపాడు, కలుగొట్ల, రేవనూరు, కంపమల్ల, తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు జరగనున్నాయి. ఆయా గ్రామాల్లో భక్తులు కల్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

నేడు కార్యకర్తలతో మంత్రి బుగ్గన సమావేశం

ప్యాపిలి: స్థానిక లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమావేశం కానున్నట్లు పార్టీ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అగ్నిప్రమాదాల నివారణపై ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్: ప్రతిఒక్కరూ అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి నరసింహులు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ నరసింహులు మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, మంటలను ఆర్పేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. అనంతరం జాగ్రత్తలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్ఎంఎఫ్ శ్రీనివాసులు, ఫైర్ సిబ్బంది భాస్కర్‌రెడ్డి, కాశీశ్వర్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

వలంటీర్లు రాజీనామా


కొలిమిగుండ్ల: ప్రజలకు సేవ చేస్తున్న తమపై టీడీపీ నాయకులు కక్ష్య గట్టి తమను విధులకు దూరంగా ఉండేలా చేయడాన్ని నిరసిస్తూ సోమవారం వలంటీర్లు రాజీనామా చేశారు. చింతలాయిపల్లె, అంకిరెడ్డిపల్లె, తుమ్మలపెంట, పెట్నికోట, బెలుం, తిమ్మనాయినపేట తదితర గ్రామాలకు చెందిన 150 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సాయికృష్ణకు అందజేశారు. ఈసందర్భంగా వలంటీర్లు రాజగోపాల్, సిద్దయ్య, సురేష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా 57 నెలల నుంచి ప్రజలకు సేవలను అందిస్తూ వచ్చామన్నారు. ఉద్దేశపూర్వకంగానే తమపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పింఛన్ల పంపిణీ నుంచి తప్పించారన్నారు. ప్రతి నెలా తెల్లవారు జామునే వృద్ధులు, దివ్యాంగులు, మంచానికి పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ సొమ్ము అందిస్తూ వచ్చామన్నారు. తమను పంపిణీకి దూరంగా పెట్టడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

అసత్య ఆరోపణలు చేస్తే సహించం

డోన్: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని జెడ్పీటీసీ సభ్యుడు బద్దల రాజ్‌కుమార్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు హెచ్చరించారు. ఇటీవల టీడీపీలో చేరిన కమలాపురం సర్పంచ్ అర్జున్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తూ సోమవారం వారు మంత్రి స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం అర్జున్‌రెడ్డికి అలవాటేనన్నారు. సొంత బంధువులా చేరదీసిన మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డిపైనే అర్జున్‌రెడ్డి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. మంత్రి సహకారంతో అనుచరులకు అంగన్‌వాడీ పోస్టు ఇప్పించుకుని, తన కాలనీలో సీసీ కల్వర్టులు నిర్మించుకుని ఇప్పుడు చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. ఏ వ్యాపారాలు చేసి రాజకీయంగా ఎదిగానన్న విషయాన్ని అర్జున్‌రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. సమావేశంలో యాపదిన్నె మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు సోమేష్ యాదవ్, బుగ్గన జయచంద్రారెడ్డి, లక్షుంపల్లె ఓబులేసు, రామదుర్గం సర్పంచ్ నాగన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు బద్దల రాజ్‌కుమార్

అదనపు కట్నం కోసం వేధింపులు

ప్యాపిలి: అదనపు కట్నం కోసం భర్తతో పాటు అత్త, భర్త సోదరులు తనను వేధిస్తున్నారని పట్టణానికి చెందిన రేష్మా సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బీసీ కాలనీకి చెందిన మునిల్లా సాహెబ్‌తో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రేష్మాకు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరికి మతిస్థిమితం లేని కుమార్తె ఉంది. పెళ్లైనప్పటి నుంచి భర్త మునిల్లా సాహెబ్, అతని తల్లి రోష్నాబి, భర్త సోదరులు పెద్ద ఖాజా, చిన్న ఖాజా అదనపు కట్నం కోసం వేధిస్తున్నట్లు బాధితురాలు ఫిర్యాదులో తెలిపింది. పెళ్లి సమయంలో తన తల్లిదండ్రులు కట్నకానుకల కింద 5.5 తులాల బంగారు, రూ.1.10 లక్షలు ఇచ్చినట్లు ఆమె తెలిపింది. అయినప్పటికీ అదనంగా కట్నం డబ్బు, బంగారు తీసుకురావాలని తరచూ తనను శారీరకంగా హింసిస్తున్నట్లు తెలిపింది. ఇదే విషయాన్ని అడిగేందుకు వచ్చిన తన తల్లిదండ్రులపై ఈనెల 12న భర్త, అతని సోదరులు దాడి చేసి గాయపర్చారని తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



బాధితురాలు రేష్మా